క్లుప్తంగా

స్థలాల పరిశీలన

మఠంపల్లి : ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలోని రఘునాథపాలెంలో బృహత్ పల్లె ప్రకృతి వనం, రామచంద్రాపురంతండాలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ఎంపీడీఓ జానకి రాములు శనివారం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, జేపీ మట్టయ్య, ఎఫ్‌ఏ భిక్షం, కార్యదర్శులు ఉన్నారు.

పుస్తకాలు బహూకరణ



పుస్తకాలు అందజేస్తున్న చైతన్య క్రాంతి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణానికి చెందిన ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఉద్యోగి ఇనుకుర్తి చైతన్య క్రాంతి రూ. 10 వేల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను (కామర్స్) శనివారం కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగుకు కళాశాలలో అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య క్రాంతిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.యాకుబ్, అధ్యాపకులు రామారావు, సైదులు, ఎస్‌ఎం రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు విడుదల చేయాలని వినతి

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్ మాట్లాడారు. ప్రభుత్వం రైతు సమస్యలను దృష్టిలో పెట్టుకొని సాగు నీరు విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జానయ్య, వెంకన్న, సత్యనారాయణ, వెంకటాచారి, రాతికింది కోటయ్య తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న చైర్ పర్సన్, కౌన్సిలర్లు

హుజూర్‌నగర్ : పట్టణంలోని 14వ వార్డులో రూ 3.50 లక్షలతో చేపట్టిన సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రవి, కౌన్సిలర్లు త్రివేణి వెంకటేష్, జి.భవాని, వై.విజయ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు యోహాన్, సత్యనారాయణ, చంటి, నరేష్, అబ్రహం, కాంతయ్య, ఇసాక్, రాజేష్, చందు, సతీష్, సుదీర్, విక్రమ్, ఇస్మాయిల్, బాబు, సావిత్రమ్మ, రత్తమ్మ, సువార్త, తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్' కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు

గరిడేపల్లి : జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ కోరారు. శనివారం గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చలో కలెక్టరేట్ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిర్వహించే ఈ ధర్నాలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

శశిధర్‌రెడ్డి పరామర్శ



వల్లాపురంలో లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న శశిధర్‌రెడ్డి

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు వట్టికూటి లక్ష్మీనారాయణ తండ్రి చంద్రయ్య (75) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అలాగే రామాపురం గ్రామానికి చెందిన విప్పల సాంబిరెడ్డి సోదరుడు శేఖిరెడ్డి (30) ఇటీవల మృతి చెందాడు. దీంతో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు బాణాల నాగరాజు, కొణతం శ్రీనివాసరెడ్డి, తవనం వెంకటరెడ్డి, వీరబాబు, రామనర్సయ్య, దున్నా ప్రవీణ్ కుమార్, గుండు విజయరామారావు, కాసాని వెంకన్న, తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

సీజనల్‌తో జర భద్రం

- పంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాలు అపరిశుభ్రం
- రోడ్లపై పారుతున్న మురుగు
- స్వైర విహారం చేస్తున్న దోమలు



కరక్కాయలగూడెంలో వీధుల్లో పారుతున్న మురుగు నీరు

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెతో మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. వీధుల్లో చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మరోపక్క వర్షాలు కురుస్తుండటంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. గుంతల్లో నీరు నిలుస్తోంది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయందోళన చెందుతున్నారు. అయితే గత రెండేళ్లలో వర్షాకాలంలో డెంగీ కేసులు ఎక్కువగానే నమోదు అవుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో సైతం 20 నుంచి 30 శాతం మంది జ్వర పీడితులే ఉంటున్నారు. కావున ఇళ్ల పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని కరక్కాయలగూడెం, మట్టిగూడెం, లింగగిరి, మాధవరాయినిగూడెం, తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాళీ స్థలాలు, లోతట్టు ప్రాంతాలు వరద నీటితో నిండిపోయాయి. మురుగు కాల్వలు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో దోమల వ్యాప్తితో ప్రజలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ బారిన పడుతున్నారు. కావున పరిశుభ్రతకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించడం, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం చేయాలని పలువురు అంటున్నారు.

పరిశుభ్రత పాటించాలి



ప్రజల తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఖాళీ స్థలాల్లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంది. వాటి నిర్మూలనకు ఆయిల్ బాల్స్ వేయాలి. ప్రజలు జ్వరం వస్తే ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. – డాక్టర్ సన, పీహెచ్‌సీ వైద్యాధికారిణి, లింగగిరి

అధికారులను అప్రమత్తం చేస్తున్నాం



గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం లేకుండా చూస్తున్నాం. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టేలా పాలకులను, అధికారులను అప్రమత్తం చేస్తున్నాం. పారిశుద్ధ్యం విషయంలో అవగాహన కల్పిస్తున్నాం. నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. – శాంతకుమారి, ఎంపీడీఓ, హుజూర్‌నగర్

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



రక్తదానం చేస్తున్న కార్మికులు

మఠంపల్లి : ప్రతిఒక్కరూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కవాలని ఎన్‌సీఎల్ పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ చక్రధర్ అన్నారు. శనివారం మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమలోని ఆర్‌ఆర్ హెల్త్ సెంటర్‌లో ఎన్‌సీఎల్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని బైసస్ బోర్డ్స్ డీజీఎం రమణకుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైద్యాధికారి జె.శ్రీహరిరావు మాట్లాడారు. శిబిరంలో 110 యూనిట్ల రక్తం సేకరించి సూర్యాపేట జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు సతీష్‌కుమార్, దస్తగిరిరెడ్డి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరాజు, శ్రీనివాసాచార్యులు, శ్రీనివాసరాజు, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు ఉషశ్రీ, అశోక్‌కుమార్, సతీష్, కిరణ్, విజయ్ తదితరులు ఉన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం



దిర్శించర్లలో తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ నర్సయ్య

నేరేడుచర్ల : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని దిర్శించర్లలో గల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, వెంకటరమణ, ఆమని, ఆశా వర్కర్లు ఉన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో పల్లెలు



సీత్లాతండాలో వృద్ధురాలితో మాట్లాడుతున్న అంజియాదవ్

చిలుకూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పల్లెలు, తండాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు అంజియాదవ్ అన్నారు. 'మన ఊరు– మన గడపకు మన అంజన్న' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జానకినగర్, సీత్లాతండా, దూదియాతండా, నారాయణపురం, సీతారాంపురం, చిలుకూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు మద్యం దుకాణాల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను మరిచిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌నాయుడు, దేశినేని మట్టయ్యయాదవ్, రవి, కోటయ్య, రాముడు, శివ, తోట కమలాకర్, వెంకటేష్, బాబు, నవీన్, వెంకన్న, చంద్రకళ, గౌతమి, బాలు, అయ్యప్ప, అప్పారావు, సైదులు, రాజ, సాయి, సంతోష్, గోపి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం



చిలుకూరు జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

చిలుకూరు : ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పీఆర్‌టీయూ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి అన్నారు. శనివారం చిలుకూరు మండలంలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వాల నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం మాజీ రాష్ట్ర నాయకులు సామినేని శ్రీనివాస్‌రావు, బొల్లికొండ కోటయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దొంగరి లక్ష్మీనారాయణ, భూక్యా సైదానాయక్, నాయకులు కృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నరేష్, జగన్‌మోహన్, తేజోరాం, నాగేశ్వరరావు, దస్తగిరి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

మునగాల : సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ ఆరోపించారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెంలో నిర్వహించిన నిరుద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ భృతి ఇస్తానన్న కేసీఆర్ మాట తప్పారని ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆ రాష్ట్రంలో ఐదు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగాలు ఉన్నవారికే టీఏలు, డీఏలు అని పెద్ద పీట వేస్తున్నారన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి భాష్యం వంశీ, మండల నాయకులు కిరణ్, రాంబాబు, శ్రీను, గోపి, సాయి పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

మునగాల : సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది 740 మందిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు.

అసలే ఇరుకు రోడ్డు.. ఆపై గుంత



అనంతగిరి రోడ్డులో పైప్‌లైన్ మరమ్మతుల కోసం తవ్విన గుంత

కోదాడ : అది అసలే ఇరుకు రోడ్డు.. అక్కడి నుంచి 20 గ్రామాల ప్రజలతో పాటు పట్టణంలోని పదికి పైగా విద్యాసంస్థల బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాంటి రోడ్డులో మున్సిపాలిటీ అధికారులు పది రోజులు క్రితం తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. పనులు పూర్తి చేసి గుంతను పూడ్చకుండా అలాగే వదిలేశారు. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పైగా గుంతలో ప్రజలు పడిపోకుండా పోలీసులు భారీకేడ్‌ను రోడ్డుకు అడ్డుగా పెట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు పైప్‌లైన్ పనులను పూర్తిచేసి గుంతను పూడ్చాలని కోరుతున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఐయూ నాయకులు

కోదాడఅర్బన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ టీఎస్ సీపీఎస్‌ఐయూ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, డివిజన్ అధ్యక్షుడు పిడమర్తి అంకులయ్య పిలుపునిచ్చారు. శనివారం కోదాడలోని సీసీరెడ్డి పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎస్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ముందే ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి 2 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు మేలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎస్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ ఎం.రామారావు, ఇన్‌చార్జ్‌లు వసంత, శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్స్ హమీద్, రవీంద్రరావు, సైదయ్య, శ్రీనివాసరావు, ముక్తార్, శేఖర్, సైదిరెడ్డి, సరిత, స్రవంతి, రమాదేవి, ఝాన్సీ, ధనలక్ష్మి, సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజావారి కోటను సందర్శించిన విద్యార్థులు



నడిగూడెంలోని రాజావారి కోటలో విద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలోని సాయి గాయత్రి స్కూల్ విద్యార్థులు శనివారం విజ్ఞానయాత్రలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలోని పురాతన రాజావారి కోటను సందర్శించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా రాజావారి కోట నిర్మాణం, కోట ప్రధాన ద్వారాలు(గుమ్మటాలు) కోటలోని గ్రంథాలయం, పురాతన వస్తువులు, ఆడిటోరియం, కోట విశిష్టత, కోటలో పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించిన అంశాలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు



సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, ఐసీడీఎస్ సిబ్బంది

మునగాల : మండలంలోని నేలమర్రి అంగన్‌వాడీ కేంద్రం- 1 లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పదిమంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కోదాడ ప్రాజెక్ట్ సీడీపీఓ పారిజాత, సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏఎన్‌ఎం శాంత, అంగన్‌వాడీ టీచర్లు డి.స్వరూపరాణి, నిర్మల, సునిత, సర్పంచ్ జె.సోమయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్, చిన్నారులు, పిల్లల తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

కోదాడఅర్బన్ : వరద బాధితులకు ప్రజలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు అన్నారు. శనివారం పట్టణంలో వరద బాధితుల కోసం విరాళాలు సేకరించి మాట్లాడారు. వారం రోజుల క్రితం అకాల వర్షాలతో నష్టపోయి ఇబ్బందులు పడుతున్న వారి కోసం సీపీఎం ఆధ్వర్యంలో రూ. 28, 955ల విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ఏసోబు, ఏడుకొండలు, లింగయ్య, రాములు, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

నేరేడుచర్ల : ములుగు జిల్లాలోని వరద బాధితులకు మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన దాతలు ఉట్కూరి సైదులు, జీడిమెట్ల రవిల ఆధ్వర్యంలో సేకరించిన రూ.3 వేలు, కిరణా సరుకులను శనివారం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు యారవ సురేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో పెరుగు నాగరాజు, ఆల్వాల శ్రీధర్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని అమరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ అన్నెం శౌరిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాను పక్కా భవనంలోకి మార్చాలి

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, పల్లె దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పలు అభివృద్ధి పనులను శనివారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి వి.సతీష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పల్లె దవాఖానాను అద్దె భవనంలో నిర్వహించవద్దని, కొత్త భవనంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, డాక్టర్.శ్రీనాథ్, ఉప సర్పంచ్ నసీమా, ప్రధానోపాధ్యాయురాలు కనకమ్మ ఉన్నారు.

ఆర్డీఓ తనిఖీ



మాధవరంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : మండలంలోని మాధవరంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను శనివారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట మునగాల తహసీల్దార్ జవహర్ ఉన్నారు.

31వ రోజూ కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె



కోదాడరూరల్ : ఉరితాళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు



హుజూర్‌నగర్‌రూరల్ : సమ్మెలో అస్వస్థతకు గురైన కార్మికురాలిని పరీక్షిస్తున్న 108 సిబ్బంది



మఠంపల్లి : కార్మికులకు భోజనాలు వడ్డిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు బాబు

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో అస్వస్థతకు గురైన జీపీ కార్మికురాలు బాపణ యల్లమ్మను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్‌తో కలిసి ఆయన పరామర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ హుసన్‌మియా, ఉపాధ్యక్షుడు కొండలు, శాంతమ్మ, కాశమ్మ, రత్నం, ప్రసాద్, అంజయ్య, వీరారెడ్డి, శాంతమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో కార్మికుల నిరసన

కోదాడరూరల్ : ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతూనే ఉంటుందని గ్రామ పంచాయతీ కార్మికులు అన్నారు. కోదాడలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మెడకు ఉరితాళ్లు చుట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా ఇలాగే వ్యవహరిస్తే ఉరే శరణ్యమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణ, ముత్తయ్య, లింగయ్య, కొండలు, కరీం, నరేష్, రామారావు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

మునగాల : గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని తిమ్మారెడ్డిగూడెం సర్పంచ్ బూసిపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు తన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. నెల రోజులుగా సిబ్బంది సమ్మెలో పాల్గొనడంతో ఆయా గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, నాయకులు మామిడి వెంకన్న, రమేష్, రాజేష్, పరుశురాములు, ముత్తయ్య, వసరం, రఘు, వీరబాబు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ నాయకురాలు సప్పిడి సావిత్రి కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కార్మికుల సమ్మెకు ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటమ్మ, ధనలక్ష్మి, వెంకన్న, సైదులు, జానయ్య, గోపి, శ్రీను, ముత్తయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు కాంగ్రెస్ సర్పంచ్‌ల మద్దతు

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు కార్మికులకు సంఘీభావం తెలిపి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రస్‌మియా, సర్పంచ్‌లు అఖిల, సుజాతానక్రు, విజయాబాలానాయక్, నాగునాయక్, మీనాసక్రియా, కార్మికుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మంగళపల్లి మైసయ్య, మోతీలాల్ నాయక్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ విచారణ

మోతె : మోతె మండలంలో ఉర్లుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం నవంబర్‌లో ప్రధానోపాధ్యాయుడు, అదే పాఠశాల ఉపాధ్యాయురాలు మధ్య జరిగిన వివాదస్పద ఘటనపై శనివారం నల్లగొండ జిల్లా డీఈఓ భిక్షపతి విచారణ చేపట్టారు. ఆర్‌జేడీ ఆదేశాల మేరకు డీఈఓ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామస్తులను విచారించారు. విచారణ నివేదికను సంబంధిత ఉన్నతధికారులకు అందజేస్తామన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మోతె : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ మోతె అధ్యక్షుడు ఇండ్ల ధనమూర్తి అన్నారు. శనివారం మోతె నుంచి సిరి కొండ గ్రామానికి వెళ్లే రోడ్డు వెంట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు ఉన్నారు.

గాలికుంటు టీకాల పంపిణీ

కోదాడరూరల్ : పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామలక్ష్మీపురం, చిమిర్యాల, తమ్మరలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, అరుణ, ఖాన్, సాయికృష్ణ ఉన్నారు.

టీపీయూఎస్ సభ్యత్వాలు నమోదు

పాలకవీడు : రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలకవీడులో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మా ట్లాడారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పూలసింగ్, శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీరా ంరెడ్డి, కిరణ్, ప్రభాకర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజలకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

మోతె : గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించాలని మోతె మండల ప్రత్యేకాధికారి తిరపతయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెంలో ఆరోగ్య ఉప కేంద్రం (పల్లె దవాఖానా)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని గుర్తించి అనారోగ్యం బారిన పడిన వారికి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బిందు, ఏఎన్‌ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు సన్మానం



రాజేశ్వరిని సన్మానిస్తున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, డీలర్లు, ప్రజాప్రతినిధులు

చిలుకూరు : చిలుకూరు తహసీల్దార్‌గా పనిచేసి డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న రాజేశ్వరిని శనివారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్‌ఐలు మంజుల, సీతయ్య, పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, ఏఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సత్కారం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నూతన తహసీల్దార్ మండడి నాగార్జునరెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు అజీజ్ పాషా, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, పోతుల జానయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.